సాక్షి
విశాఖ సిటీ | శుక్రవారం | అక్టోబర్ | 26 | 2018

# బిజినెస్ కాంక్లేవ్ పోస్టర్ విడుదల



పోస్టర్‌ను విడుదల చేస్తున్న విద్యార్థులు

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు): ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖ ఆధ్వర్యంలో ఈనెల 28న కాన్ఫ్లక్స్ 2018 బిజినెస్ కాన్‌క్లేవ్ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను విద్యార్థులు గురువారం ఉదయం విడుదల చేశారు. ఈ నెల 28వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రీన్‌పార్క్ హోటల్‌లో దీనిని నిర్వహిస్తామన్నారు. ఇన్నోవేషన్ రీడిఫైనింగ్ బిజినెస్ ఇన్ ఎమర్జింగ్ మార్కెట్స్ అంశంపై దీనిని నిర్వహించడం జరుగుతోందన్నారు. సదస్సులో భాగంగా ఆరుగురి ప్రముఖులు ప్రసంగాలు ఉంటాయన్నారు. వివరాలకు 9972199932, 8125814751 నంబర్లలో సంప్రదించాలన్నారు.